నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 4-9-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక:29 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ప్రధాని మోడీ వ్యక్తిగత వెబ్‌సైట్ హ్యాక్

అకౌంట్‌ను సెక్యూర్ చేసినట్లు ట్విట్టర్ సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీకి చెందిన పర్సనల్ వెబ్‌సైట్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. ఈ విషయాన్ని ట్విట్టర్ సంస్థ ధ్రువీకరించింది. జాతీయ రిలీఫ్ ఫండ్‌కు క్రిప్టోకరెన్సీ రూపంలో విరాళాలు ఇవ్వవచ్చు అని ఆ వెబ్‌సైట్ పేజీలో ట్వీట్లు కనిపించాయి. దీంతో ప్రధాని అకౌంట్ హ్యాక్ అయినట్లు ధ్రువీకరించారు. అయితే మోదీ అకౌంట్‌ను సెక్యూర్ చేసినట్లు కూడా ట్విట్టర్ సంస్థ వెల్లడించింది. ట్విట్టర్ సంస్థ ప్రతినిధి ఈ సంఘటనపై స్పందిస్తూ.. హ్యాకింగ్ గురించి తెలుసుకున్నామని, అకౌంట్‌ను మళ్లీ సెక్యూర్ చేశామని, ఈ సంఘటనను నిరంతరం దర్యాప్తు చేస్తున్నామని, అయితే ప్రధానికి చెందిన ఇతర అకౌంట్లపై ప్రభావం పడిందా అన్న విషయం తమకు తెలియదని అన్నారు. నరేంద్ర మోదీ అకౌంట్‌పై పోస్టు చేసిన ట్వీట్లకు సంబంధించి ప్రధాని కార్యాలయం ఇంకా స్పందించలేదు. ప్రధాని ట్విట్టర్ అకౌంట్‌కు సుమారు 2.5 మిలియన్ల ఫాలో వర్లు ఉన్నారు. మోదీ పర్సనల్ వెబ్‌సైట్, నరేంద్ర మోదీ మొబైల్ అప్లికేషన్‌ను కూడా ఆ అకౌంట్ హ్యాండిల్ చేస్తుంది. ప్రధాని మోదీ పర్సనల్ ట్విట్టర్ అకౌంట్ మాత్రం హ్యాక్ కాలేదన్నారు. దానికి సుమారు 61 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. క్రిఎ÷-టో కరెన్సీ పద్ధతితో విరాళాలు ఇవ్వాలంటూ వచ్చిన ట్వీట్లను ప్రస్తుతం తొలగించారు. ఇటీవలే అనేక మంది ప్రముఖుల ట్విట్టర్ అకౌంట్లు హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ అకౌంట్‌ను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు తెలు స్తోంది. జూలై నెలలో టెక్నాలజీ దిగ్గజాలు, రాజకీయవేత్తలు, సెలబ్రిటీల అకౌంట్లు హ్యాక్ అయ్యాయి. బరాక్ ఒమాబా, జోసెఫ్ బైడెన్, మైక్ బ్లూమ్‌బర్గ్, జెఫ్ బేజోస్, బిల్ గేట్స్, ఎలన్ మస్క్, కెయిన్ వెస్ట్, కిమ్ కర్దాసిన్ లాంటి ప్రముఖుల ట్విట్టర్ అకౌంట్లు హ్యాక్ అయిన విషయం తెలిసిందే. వెయ్యి డాలర్ల క్రిఎ÷-టోకరెన్సీ పంపిస్తే.. దానికి రెండు వేల డాలర్ల కరెన్సీ ఇవ్వనున్నట్లు బోగస్ ట్వీట్లు వచ్చిన విషయం తెలిసిందే.

కరోనాను జయించిన మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): భారత అగ్రశ్రేణి మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ కరోనా వైరస్ నుంచి బయటపడింది. ఈ మహమ్మారి బారిన పడిన ఆమె గత నెల 29న జరిగిన జాతీయ క్రీడా అవార్డుల వేడుకకు కూడా దూరమైంది. అత్యున్నత క్రీడా పురస్కారం 'రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న'కు ఎంపికైన 24 ఏళ్ల వినేశ్ కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నట్లు బుధవారం తెలిపింది. తాజాగా నిర్వహించిన రెండు నిర్ధారణ పరీక్షల్లోనూ తనకు నెగెటివ్ ఫలితం వచ్చిందని వెల్లడించింది. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా మరికొన్ని రోజులు స్వీయ నిర్బంధంలోనే ఉంటానని చెప్పింది. 'మంగళవారం మరోసారి కోవిడ్?19 పరీక్షకు హాజరయ్యా. అందులోనూ నెగెటివ్ ఫలితం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. కానీ మరికొన్ని రోజులు ఐసోలేషన్‌లోనే ఉంటాను. నా ఆరోగ్యం కోసం ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు' అని టోక్యో ఒలింపిక్స్‌కు ఇప్పటికే అర్హత సాధించిన వినేశ్ తెలిపింది. ఆమె వ్యక్తిగత కోచ్ వోలర్ అకోస్ బెల్జియంలోనే ఉండటంతో కోచ్ ఓం ప్రకాశ్ దహియా ఆధ్వర్యంలో ఆమె ప్రాక్టీస్ చేసింది. శిక్షణ సమయంలో కరోనా బారిన పడిన దహియా ఆగస్టు 29న 'ద్రోణాచార్య' అవార్డును అందుకోలేకపోయాడు. అ÷-లథ్లెట్ల ఆరోగ్య భద్రత దృష్ట్యా మంగళవారం నుంచి లక్నోలో జరగాల్సిన మహిళల రెజ్లింగ్ శిబిరాన్ని భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) వాయిదా వేసింది. పురుషుల శిబిరంలో సోనెపట్‌లో జరుగుతోంది.

పెరిగిన సాగు మేరకు యూరియా సరఫరా చేయాలి

-వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): రాష్ట్రానికి అవసరమైన ఎరువులను అంచనా వేసి కేంద్రంతో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మాట్లాడారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. యూరియా సరఫరాపై ఢిల్లీలో రెండుసార్లు కేంద్రమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశానని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో పెరిగిన సాగును కేంద్రం పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి కేటాయించిన యూరియా మొత్తాన్ని కోతలు లేకుండా సరఫరా చేయాలి అని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. యూరియా సరఫరాలో మాత్రమే ఇబ్బందులు ఉన్నాయి.. ఇతర ఎరువుల విషయంలో ఎలాంటి సమస్య లేదని మంత్రి స్పష్టం చేశారు. 2020-21 వానాకాలానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు 10.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 11.80 లక్షల మెట్రిక్ టన్నుల ఇతర ఎరువులతో కలిపి మొత్తం 22.30 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది. కేంద్రం ఇంకా 4.64 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాల్సి ఉంది. ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు కేంద్రం 8.69 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయించగా, ఆగస్టు 31 నాటికి వాస్తవంగా 6.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసిందన్నారు. 2.54 లక్షల మెట్రిక్ టన్నుల బకాయితో ఆగస్టు నెల ముగిసింది. సెప్టెంబర్ నెలలో కేంద్రం 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించింది. గత నెల బకాయి 2.54 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి సెప్టెంబర్ నెలఖారుకి మొత్తం 4.64 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది. గతేడాది వానాకాలం సీజన్‌లో కోటి 3 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు కోటి 40 లక్షల ఎకరాల్లో పంట సాగు చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అధికంగా 36 శాతం పంట సాగు చేశారు.

వి-హబ్ తో సెర్ప్ ఎంఓయూ..నిరుపేద మహిళలకు పారిశ్రామిక శిక్షణ

హైదరాబాద్, సెప్టెంబర్ 3: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు శిక్షణనిచ్చే ఉమెన్-హబ్ సంస్థతో నిరుపేద ఔత్సాహిక మహిళలకు పరిశ్రమల మీద శిక్షణ ఇచ్చేందుకు వీలుగా సెర్ప్ ఒక అవగాహనకు వచ్చింది. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ టీఎస్ ఐ పార్క్ లో గురువారం జరిగిన ఫుడ్ ప్రాసెసింగ్ వర్క్ షాపు లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఈ ఎంఓయూ జరిగింది.

ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో సందీప్ కుమార్ సుల్తానియా, వి-హబ్ సీఈవో దీప్తి రెడ్డి ఎంఓయూ పత్రాలను పరస్పరం అందుకున్నారు. కాగా, ఈ ఒప్పందం ప్రకారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వి-హబ్, సెర్ప్ ఆధ్వర్యంలోని నిరుపేద మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ పలు అంశాలపై శిక్షణ ఇస్తుంది. మహిళల సాధికారత దిశగా పని చేయాలని రెండు సంస్థలకు మంత్రి ఎర్రబెల్లి ఈ సందర్భంగా సూచించారు.

చరిత్రలో నేటినిజం



కం॥ యాదనలు వీగిపోయెది
నాదాత్మ మెసగ చెలగిన "నౌరోజీ" సం
పాదించిన యశమును గని
యుందా త్మృతులో గొలచెద దాదాభాయినే

(సెప్టెంబర్4 దాదాభాయ్ నౌరోజీ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

భద్రాచలం అడవుల్లో ఎన్‌కౌంటర్

గుర్తు తెలియని మావోయిస్టు మృతి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్3 (ఆర్ఎన్ఎ): ఓ వైపు ఉత్తర తెలంగాణలో డిజిపి పర్యటిస్తున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. మరోసారి పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాల్పుల్లో గుర్తుతెలియని మావోయిస్టు మృతి చెందగా మరొకరు పరారయ్యారు. గుండాల మండలం దేవుళ్లగూడెం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం రాత్రి నుంచి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరిని అనుమానించి నిలుపగా వారు తుపాకీతో పోలీసులపైకి కాల్పులు జరపడంతో పోలీసులూ ఎదురు కాల్పులు జరిపినట్లు ఎస్పీ సునీల్ దత్ తెలిపారు.

జిల్లాలో చాలాకాలంగా మావోయిస్టులు సంచరిస్తున్నారని పోలీసులకు సమాచారం ఉండటంతో నిఘా పెంచామని ఆయన పేర్కొన్నారు. దుబ్బగూడెం, దేవుళ్లగూడెం, గంగారం తదితర గ్రామాల్లో మావోయిస్టుల సంచారం అధికంగా ఉందని ఎస్పీ వెల్లడించారు. తప్పించుకున్న మావోయిస్టు కోసం పోలీసు కూంబింగ్ కొనసాగుతోంది. ఇదిలాఉండగా జిల్లాలో మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల సరిహద్దు అటవీ ప్రాంతంలో జులై 15న పోలీసులకు, మావోల మధ్య కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల్లో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ గాయపడగా 10 మంది మావోయిస్టులు తప్పించుకున్నారు. తాజాగా మరోసారి కాల్పులతో భద్రాచలం ఏజెన్సీలో కలకలం రేగింది.

హుస్సేన్ సాగర్‌లో గుర్తి తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): నగరంలోని హుస్సేన్‌సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మద్యం మత్తులో హుస్సేన్ సాగర్‌లో పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కరోనాతో మరో పదిమంది మృతి

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 2,817 పాజిటివ్ కేసులు నమోదవడంతో మొత్తం కేసుల సంఖ్య 1,33,406కు చేరింది. వైరస్ బాధితుల్లో కొత్తగా 10 మంది మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 856కు చేరింది. మంగళవారం ఒక్కరోజే 2611 మంది కోవిడ్ రోగులు కోలుకుని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటివరకు కోలుకున్నవారి మొత్తం సంఖ్య 1,00,013 కు చేరింది. రాష్ట్రంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 32,537. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ గురువారం హెల్త్ బులెటిన్‌లో పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా కరోనా బాధితుల రికవరీ రేటు 77.09 శాతంగా ఉండగా.. రాష్ట్రంలో 74.9 శాతంగా ఉంది. భారత్‌లో మరణాల రేటు 1.75 శాతంగా ఉండగా.. తెలంగాణలో 0.64 శాతంగా ఉంది. గత 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా 59,711 పరీక్షలు నిర్వహించామని మొత్తం పరీక్షల 15,42,978కు చేరిందని వైద్యారోగ్య శాఖ వెల్లడించింది.

గణపతి లొగిపోవడం అవాస్తవం: జంపన్న

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు లొంగుబాటు వార్తల్లో నిజం లేదని మావోయిస్టు పార్టీ మాజీ సభ్యుడు జినుగు నర్సింహారెడ్డి అలియాస్ జంపన్న స్పష్టం చేశారు. పోలీసులకు గణపతి లొంగిపోతున్నాడని, ఆ క్రమంలోనే సంప్రదింపులు జరిపినట్లు వస్తున్న వార్తలు అవాస్తమన్నారు. ఈ మేరకు ఆయన మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చారు. గణపతికి అనారోగ్యం సమస్యలుంటే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ చూసుకుంటుందన్నారు. అలాగే మావోయిస్టు కేంద్ర కమిటీలో ఎలాంటి ప్రాంతీయ విభేదాలు లేవని,. గణపతిని మావోయిస్టు పార్టీ వదులుకోదని తెలిపినట్లు సమాచారం. మావోయిస్ట్ పార్టీ ఎదుగుదలకు గణపతి ఎంతో కృషిచేశాడు. గణపతి లొంగుబాటు కేవలం ప్రచారం మాత్రమేనని,. డీజీపీ ఏజన్సీ పర్యటనకు గణపతి లొంగుబాటుకు సంబంధం లేదన్నారు. తెలంగాణలో మావోయిస్ట్ పార్టీ ఉనికి కారణంగానే డీజీపీ పర్యటన ఉండొచ్చన్నారు. గణపతి లొంగిపోతాడని నేను అనుకోవడం లేదని జంపన్న తెలిపారు.

అసింప్టమాటిక్ వారితోనే సమస్యలు వారి ద్వారానే వ్యాప్తి ఎక్కువ

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): కరోనా విషయంలో రోజు రోజుకు కొత్త విషయాలు బైటకొస్తున్నాయి. అసిమ్టమాటిక్ వారిలో ఇప్పటి వరకు వైరల్ లోడ్ ఉండదని అనుకున్నారు. అయితే వారిలో కూడా లోడ్ ఎక్కువగా ఉంటుందని కొత్త అధ్యాయనాలు చెబుతున్నాయి. వాళ్ళే కారియర్లు అవుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. అసిమ్టమాటిక్ అనేది చాలా ప్రమాదమని అన్నారు. వారిలో ఎలాంటి లక్షణాలు లేకుండానే కరోనా చేరి ఇతరులకు వ్యాప్తి చెందుతోందని అన్నారు. వారిలో లక్షణాలు కనిపించకపోవడంతో నిర్లక్ష్యం పాళ్లు కూడా ఎక్కువ ఉంటుందన్నారు. మాస్క్, సామాజిక దూరం, శానిటైజ్ ఉపయోగించకపోతే ఒక వ్యక్తి నుంచి ఆరుగురికి సోకే అవకాశముందన్నారు. అసిమ్టమాటిక్ ఉన్న వ్యక్తి మాట్లాడితే ఐదడుగుల దూరం వరకు వైరస్ వ్యాప్తి చెందుతుందని అన్నారు. వారికి జలుబు, దగ్గు, తుమ్ములు ఉండవని డాక్టర్లు తెలిపారు. ఎలాంటి లక్షణాలు లేకపోవడంతో వారు కూడా వ్యాధి తీవ్రం అయ్యేవరకు తెలుసుకోలేక పోతున్నారని అన్నారు. దీంతో తాము క్యారియర్స్ అన్న సంగతి గుర్తించడం లేదన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే ఫేస్‌బుక్ ఖాతా నిషేధం

తనకు ఖాతాయే లేదన్న రాజాసింగ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై ఫేస్‌బుక్ యాజమాన్యం నిషేధం విధించింది. విద్వేషపూరిత, వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో ఫేస్‌బుక్ నియమాలను ఆయన పాటించలేదని ఫేస్‌బుక్ పేర్కొంది. ద్వేష పూరిత, వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో ఫేస్‌బుక్ విధించిన నియమావళిని ఆయన ఉల్లంఘించారని ఫేస్‌బుక్ ప్రతినిధి తెలిపారు. వివాదాస్పద వ్యాఖ్యలు, హింసను ప్రేరేపించే వ్యాఖ్యల విషయంలో మా నియమావళిని ఎమ్మెల్యే ఉల్లంఘించారు. అందుకే ఎమ్మెల్యే రాజా సింగ్‌పై నిషేధం ప్రకటించాం అని తెలిపారు. మరోవైపు రాజాసింగ్‌పై ఆరోపణలు రావడంతో వారం క్రితమే ఆయన ఓ వివరణ ఇచ్చారు. తనకు అధికారికమైన ఫేస్‌బుక్ పేజ్ లేదని, తన పేరుమీదుగా చాలా మంది ఫేస్‌బుక్ పేజీని నడుపుతున్నారని స్పష్టం చేశారు. తనకు అధికారికమైన ఫేస్‌బుక్ పేజీ లేదని, అందుకే ఏ పోస్టుకూ తాను బాధ్యుడ్ని కాదని కూడా రాజాసింగ్ గతంలో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

ఆన్‌లైన్‌లో ఎంసెట్ హాల్‌టిక్కెట్లు

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): ఎంసెట్ హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో పెట్టామని ఎంసెట్ కన్వీనర్ గోవర్ధన్ తెలిపారు. వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 7వ తేదీవరకు హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం ఉంటుందన్నారు. ఈనెల 9, 10, 11, 14 తేదీల్లో రెండు సెషన్లలో ఎంసెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు గోవర్ధన్ తెలిపారు. ఉదయం 9 నుంచి 12 వరకు తొలి సెషన్, మధ్యాహ్నం 3 నుంచి 6వరకు రెండో సెషన్ ఉంటుందని వెల్లడించారు. ఆన్‌లైన్ పద్ధతిలో ఎంసెట్ పరీక్ష జరుగుతుందన్నారు. అక్టోబర్ మూడో వారంలో కౌన్సెలింగ్ పూర్తి చేస్తామని ఏబీఎన్‌కు గోవర్ధన్ వివరించారు.

దేశంలోని ఐదు రాష్ట్రాల్లోనే కరోనా తీవ్ర అధికం

ఆ రాష్ట్రాల్లోనే 70 శాతం మరణాలు నమోదు

కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): దేశంలోని ఐదు రాష్ట్రాల్లోనే కరోనా తీవ్ర అధికంగా ఉందంటోంది. ఈ ఐదు రాష్ట్రాల్లోనే 70 శాతం మరణాలు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి తెలిపారు. ఏపీ, ఢిల్లీ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలో అత్యధిక మరణాలు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక భారత్‌లో కరోనా వైరస్ విజృంభణ రోజురోజుకీ పెరుగుతోంది. గత 24 గంటల్లో అత్యధికంగా 11 లక్షల 70 వేల శాంపిల్స్‌ను పరీక్షించగా 83 వేల 883 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. భారత్‌లో ఒకేరోజులో 80వేలకు పైగా కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఒక్క రోజు వ్యవధిలో ఇన్ని కేసులు నమోదు కాలేదు. ఇక ఈరోజు నమోదయిన కేసులతో దేశంలో కరోనా కేసుల సంఖ్య 38లక్షల 53వేలకు చేరింది. వీరిలో ఇప్పటికే 29 లక్షల 70 వేల మందికి పైగా కోలుకోగా.. మరో 8లక్షలకు పైగా బాధితులు చికిత్సపొందుతున్నారు. గడిచిన 24 గంటల్లో మరో 68వేల మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 77.1శాతానికి చేరింది. దేశంలో గడిచిన 24 గంటల్లో 11,72,179 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు కేంద్ర వైద్యారోగ్యశాఖ గురువారం తన ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఇప్పటివరకు నిర్వహించిన కరోనా పరీక్షల సంఖ్య 4.5 కోట్లు దాటేసింది. అత్యధిక కరోనా పరీక్షల ద్వారా దేశంలో పాజిటివ్ రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరి 30వ తేదీ వరకు రోజుకు పదుల సంఖ్యలో నిర్వహించిన పరీక్షలు.. ఏడు నెలల్లోనే రోజుకు 11లక్షలకు పైగా కరోనా పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పుడు రోజూవారి నిర్వహిస్తున్న పరీక్షల ద్వారా దేశంలో పాజిటివ్ రేటు గణనీయంగా తగ్గుతుందడడంతో పాటు మరణాల రేటు కూడా తగ్గడం సానుకూలాంశమని కేంద్రవైద్యారోగ్యశాఖ తెలిపింది.

ఎపిలో తగ్గుతున్న కేసులు

రాష్ట్రాల వారిగా చూసుకుంటే.. ప్రధానంగా ఐదు రాష్ట్రాలలో 62శాతం కరోనా కేసులు నమోదవుతున్నాయి. వాటిలో మహారాష్ట్రలో 25 శాతం, ఏపీలో 12.64 శాతం, కర్ణాటకలో 11.58 శాతం, ఉత్తరప్రదేశ్ లో 7 శాతం, తమిళనాడులో ఆరు శాతం కేసులు ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో 37 శాతం కేసులు ఉన్నాయి ఏపీలో కరోనా యాక్టివ్ కేసులు, మరణాల్లో తగ్గుదల కనిపిస్తుంది. ఏపీలో కరోనా యాక్టివ్ కేసులలో ప్రతిరోజు 13.7 శాతం తగ్గుతోంది. రోజువారీ కరోనా మరణాల్లో 4.5 శాతం తగ్గుదల ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ఏపీలో ఆగస్టు 13-19 తేదీల మధ్య 1,12,714 కేసులు ఉంటే.. ఆగస్టు 20-26 తేదీల మధ్య 88,612 కేసులు నమోదయ్యాయి. ఆగస్టు 27- సెప్టెంబర్ 2 మధ్య 97, 272 కేసులు నమోదయ్యాయి. కరోనాతో దేశంలో సంభవించిన మొత్తం మరణాలలో 6.12 శాతం ఏపీలో చోటుచేసుకున్నాయి. రోజూవారి కరోనా కేసుల నమోదులో రెండో స్థానంలో ఉన్నా.. రికవరీ రేటులో మాత్రం ముందంజలో ఉంది. మహారాష్ట్రలో యాక్టివ్ కేసుల సంఖ్య తగ్గుదల 6.9 శాతంగా ఉండగా.. కరోనా మరణాల సంఖ్య 37.39 శాతంగా ఉంది.కరోనా పరీక్షలు పెరిగిన కొద్దీ, అదే స్థాయిలో రికవరీ రేటు పెరుగుతోంది .యాక్టీవ్ కేసుల కంటే రికవరీ కేసుల సంఖ్య మూడు రెట్ల పైనే ఉంది. దేశంలో పాజిటివ్ రేటు 1.75శాతానికి పడిపోగా.. రికవరీ రేటు మాత్రం 77.09శాతంతో మరింత మెరుగైంది. ప్రస్తుతం దేశంలో 8లక్షల 15వేలకు పైగా యాక్టివ్ కేసులు ఉండగా.. ఈ మొత్తం 21.16శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి మిలియన్ కు 3359 కరోనా కేసులు ఉంటే .. భారత్లో 2792 కేసులు ఉన్నాయి. అమెరికాలో ప్రతి మిలియన్ కు 18926 కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి మిలియన్ కు 111 మంది చనిపోతుంటే .. భారత్‌లో మాత్రం 49 మందే చనిపోతున్నారు.

లండన్‌లో జరిగిన 'మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్'లో బంగారు పతకం సాధించి, రికార్డు సృష్టించిన భానుప్రకాశ్‌ను అభినందించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

మానవ కాలిక్యులేటర్ భానుప్రకాశ్‌ను అభినందించిన కేటీఆర్

హైదరాబాద్. సెప్టెంబర్ 3: హైదరాబాద్‌కు చెందిన 20 ఏళ్ల నీలకంఠ భాను ప్రకాశ్ ప్రపంచంలోనే వేగంతమైన మానవ కాలిక్యులేటర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. లండన్‌లో జరిగిన 'మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియ న్‌షిప్'లో బంగారు పతకం సాధించి, రికార్డు సృష్టించిన భానుప్రకాశ్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అభినందిం చారు. ఆగస్టు చివరి వారంలో లండన్‌లో జరిగిన వరల్డ్ మైండ్ స్పోర్ట్స్ ఒలింపియాడ్‌లో పాల్గొని, మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకున్నారు భాను ప్రకాశ్.

ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ నుంచి గణితంలో భాను ప్రకాశ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఇతనికి చిన్నప్పట్నుంచే మ్యాథ్స్ అంటే ఇష్టం. దీంతో నాడే ఎస్ఐపీ వారి అబాకస్ ప్రోగ్రామ్‌లో ఎన్‌రోల్ చేసుకుని గణితంలో తన నైపుణ్యాలను పెంచుకునే దిశగా పయనించాడు. 2013లో అంతర్జాతీయ అబాకస్ చాంపియన్‌షిప్, 2011, 2012ల్లో జాతీయ అబాకస్ చాంపియన్‌షిప్‌లలో విజేతగా నిలిచారు.

మక్కా మసీదులో ప్రార్థనలకు అనుమతి

శనివారం నుంచి ప్రార్తనలు చేసుకోవచ్చు

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): చారిత్రాత్మక మక్కా మసీదులో శనివారం నుండి ప్రార్థనలకు హాజరయ్యేందుకు అధికారులు అనుమతించారు. మొదటి 15 రోజుల్లో 50 మందికి మాత్రమే ప్రార్థనలకు అనుమతిస్తారు. అనంతరం 100 మందికి అనుమతి ఉంటుంది. హోంమంత్రి మహమూద్ అలీ నేతృత్వంలో బుధవారం జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎకె ఖాన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో మొహద్ ఖాసిం, ఎఐఎ ంఐఎం ఎమ్మెల్యేలు అహ్మద్ పాషా ఖాద్రి, ముంతాజ్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. కోవిడ్ నేపథ్యంలో మక్కా మసీదు దాదాపు ఆరునెలలుగా మూసివేసారు. కేర్ టేకర్స్, మేనేజింగ్ సిబ్బంది మాత్రమే ప్రార్థనలకు హాజరవుతున్నారు. ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్), ఈద్ ఉల్ అదా (బక్రిద్) ప్రార్థనలకు సైతం మసీదులోకి అనుమతిం చలేదు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో మొహద్ ఖాసిం స్పందిస్తూ... కోవిడ్-19 మార్గద ర్శకాలను అనుసరిస్తూ, భౌతికదూరాన్ని పాటిస్తూ మసీదులో ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మసీదు ప్రాంగణాన్ని శానిటైజ్ చేస్తున్నామన్నారు. రాబోయే రెండు రోజుల్లో ప్రార్థనల కోసం స్థలాలను మార్క్ చేయనున్నట్లు వెల్లడించారు. శనివారం నుండి 50 మంది చొప్పున అదేవిధంగా ఈ నెల 21 నుండి 100 చొప్పున ప్రార్థనలకు అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. పదేళ్లలోపు చిన్నారులను, 60 ఏళ్ల పైబడిన వ్యక్తులను ప్రార్థనలకు అను మతించేదిలేదన్నారు. నమాజ్‌లో పాల్గొనే వ్యక్తులు సొంత మ్యాట్లు తెచ్చుకోవాల్సిందిగా సూచించారు. 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పురాతన చారిత్రాత్మక మసీదులోకి ప్రస్తుతానికి పర్యాటకులను అనుమతించడం లేదన్నారు. ప్రార్థన సమయంలో మాత్రమే మసీదు గేట్లు తెరిచి అనంతరం మూసివేస్తారు.

రుణ పునర్వ్యవస్థీకరణపై ప్రణాళిక

-బ్యాంకులకు ని

నేటినిజం
శుక్రవారం 4-9-2020

ప్రైవేట్ దోపిడీకి అడ్డుకట్ట ఏదీ?

ఆన్‌లైన్ పాఠాలతో ప్రభుత్వ స్కూళ్లలో అనేకానేక సాంకేతిక సమస్యలు ఎదురవుతుండగా..ప్రైవేట్‌రంగంలో మాత్రం దోపిడీ యథావిధిగా సాగుతోంది. సాంకేతిక సమస్యలకు తోడు మారుమూల గ్రామాల్లో ఇంటర్‌నెట్ వంటి సమస్యలు గ్రామీణ విద్యార్థులకు శాపంగా మారింది. నిజానికి ఆన్‌లైన్ క్లాసులతో అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ రంగాల్లో జరుగుతున్న వ్యవహారాలను ప్రభుత్వం పట్టించుకున్నట్లు కానరావడం లేదు. ఈ నెల 1నుంచి తెలంగాణలో ప్రభుత్వం ఆన్‌లైన్ విద్యకు శ్రీకారం చుట్టగా అనేక సమస్యలు గుర్తించారు. వీటిని సకాలంలో పరిష్కరించకుంటే పేద విద్యార్థులకు తీరని నష్టం జరిగే అవకాశం ఉంది. కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన సమస్యలను ప్రభుత్వం తెప్పించుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఫీజులకు సంబంధించిన సమస్యలు తల్లిదండ్రులను అలాగే వెన్నాడుతున్నాయి. ఆన్‌లైన్ క్లాసుల పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థలు మళ్లీ దోపిడీ పర్వానికి తెరలేపాయి. టీచర్లకు జీతాలు ఇవ్వడంలో ముందుకు రాని సంస్థలు ఫీజుల వసూళ్లలో మాత్రం ముందే ఉంటోంది. గత జూన్ నుంచే చేపట్టిన ఆన్‌లైన్ క్లాసుల పేరుతో ప్రైవేటు స్కూలు యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రోజుకు చెప్పే రెండు మూడు క్లాసులకే పూర్తి ఫీజులు వసూలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ఒక పక్క కరోనాతో ఉపాధి కోల్పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న చిరుద్యోగులకు ఈ ఫీజుల చెల్లింపు తలకు మించిన భారంగా మారుతోంది. ఇప్పటికే ఫస్ట్ టర్మ్ ఫీజులు..పుస్తకాలు, నోటు బుక్స్, ఫోన్లు, కంప్యూటర్ల కొనుగోలు పేరుతో భారీగా ఖర్చు చేసిన తల్లిదండ్రులకు.. సెకండ్ టర్మ్ ఫీజుల చెల్లింపు వారి కుటుంబాలను మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తుంది. మొత్తం ఫీజులో 50 శాతం చెల్లిస్తేనే ఆన్‌లైన్ క్లాసుకు సంబంధించిన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఇస్తామని.. లేదంటే క్లాసు నుంచి డిస్‌కనెక్ట్ చేస్తామంటూ యాజమాన్యాలు హెచ్చరికలు జారీ చేస్తుండటంతో తల్లిదండ్రులు కూడా ఏమీ చేయలేక పోతున్నారు. ఆయా స్కూళ్ల ముందే నిరసనకు దిగుతున్నా పట్టించుకున్న నాథుడే లేరు. అంతేకాదు ఆయా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయిస్తుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. పలు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు ఆన్‌లైన్ పాఠాల పేరుతో తల్లిదండ్రుల నుంచి ఇప్పటికే ఫస్ట్ టర్మ్ ఫీజులు వసూలు చేశాయి. అడిగినంత ఫీజు చెల్లించిన వారికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఇచ్చి పాఠాలు వినే అవకాశం కల్పిస్తున్నాయి. ఫీజు చెల్లించని వారిని ఇందుకు దూరంగా ఉంచుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ట్యూషన్ ఫీజుల కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తుండటంతో పలువురు తల్లిదండ్రులు ఆయా పాఠశాలలపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోని 27 పాఠశాలపై ఫిర్యాదులు అందాయని సమాచారం. తల్లిదండ్రులకు అండగా నిలువాల్సిన అధికారులు, పోలీసులు ఆందోళనకు దిగిన వారిపై కేసులు నమోదు చేయడం విశేషం. కరోనా మహమ్మారి విరుచుకు పడిన పర్యవసానంగా ఇతర రంగాలన్నిటిలాగే విద్యారంగం కూడా కుప్పకూలింది. ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా విద్యారంగం అస్తవ్యస్థం అయింది. అన్ని దేశాల్లో బడులన్నీ మూతబడటం వల్ల వంద కోట్లమందికి పైగా విద్యార్థులు చదువులకు పూర్తిగా దూరమయ్యారు. మనదేశంలోనూ అదే పరిస్థితి ఏర్పడింది. కరోనా కష్టకాలంలో బడులు తెరవాలంటేనే అన్నిచోట్లా ప్రభుత్వాలు భయపడుతున్నాయి. తెరిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఏం చేయాలో పిల్లల వైద్యులు, విద్యావేత్తలు సూచనలు చేస్తూనే వున్నారు. అయినా సాహసించలేక ఆన్‌లైన్ క్లాస్‌లు మొదలు పెట్టారు. ఇదే అవకాశంగా ప్రైవేట్ స్కూళ్లు తమ దోపిడీని మాత్రం తగ్గించుకోవడం లేదు. నిజానికి జూన్ 12 నుంచి అన్ని స్కూళ్లు రీ ఓపెన్ కావాల్సి ఉండగా, కరోనా విజృంభి స్తుండటంతో ప్రభుత్వం ఇందుకు అనుమతించలేదు. ప్రభుత్వం అనుమతించక పోయినప్పటికీ నగరంలోని పలు కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ విద్యార్థులకు కూడా ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించింది. అయితే ప్రైవేట్ రంగంలో వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన సబంధిత అధికారులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి, అధిక ఫీజులు వసూలు చేసినట్లు నిర్ధారించారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క పాఠశాలపై కూడా చర్యలు తీసుకోలేదు. కేవలంనోటీసులు జారీ చేసి చేతులు దులుపు కోవడం విశేషం. కరోనా వల్ల ఉపాధి అవకాశాలు లేక ఆదాయం కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులకు ఈ ఫీజులు మరి ఆవేదనను మిగుల్చుతున్నాయి. కరోనా సమయంలో ఫీజులు పెంచొద్దని పేర్కొంటూ ప్రభుత్వం జీఓ నెంబర్ 46 జారీ చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ఏ ఒక్క పాఠశాల కూడా దీన్ని పట్టించుకోవడం లేదు. పలు కార్పొరేట్ స్కూళ్లు గతేడాది కంటే ఎక్కువగా పదివేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వసూళ్లను నిరసిస్తూ ఇటీవల పలువురు తల్లిదండ్రులు ఆయా కార్పొరేట్ పాఠశాలల ముందు ఆందోళనకు దిగడం తెలిసిందే.పాఠశాలలు తెరిస్తే సరిపోదని.. అవి ప్రారంభమయ్యాక అడుగడుగునా సమస్యలెదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తూ వచ్చిన నేపథ్యంలో ముందుగా ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించారు. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వాలు తీసుకునే పకడ్బందీ చర్యలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. పాఠశాలలు సక్రమంగా పనిచేయ డానికి ఈ చర్యలు దోహదపడేలా లేవు. పాఠశాలలు సాధ్యమైనంత త్వరగా తెరవాలని నిపుణులు కోరుతున్నారు. అయితే ప్రస్తుత కరోనా విజృంభణ సమయంలో అది సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దశలో ఆన్‌లైన్ సమస్యలను అధ్యయం చేయాలి. అలాగే ప్రైవేట్ ఫీజుల దోపిడీని కఠినంగా అడ్డుకోవాలి. అప్పుడే విద్యారంగం ముందుకు సాగగలదు. సామాన్యులకు ఊరట దక్కగలదు.

ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

మెదక్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): ఈనెల 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కోసం ప్రధానోపాధ్యాయులు, టీచర్లు తమ ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2020 సంవత్సరానికి గాను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం ఈ నెల 4వ తేదీలోగా సంబంధిత ఎంఈవోలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులకు బోధనలో 15 సంవత్సరాల అనుభవం, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు ఒక జత జిరాక్స్ కాపీలను ఎంఈవోలకు అందజేయాలన్నారు.ఇదిలావుంటే ఆన్‌లైన్ తరగతులపై ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ తరగతులకు విద్యార్థులందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

టీవీలు అందుబాటులో లేని విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠాలు వినే సౌకర్యం కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్ పాఠ్యాంశాలు పూర్తయిన తర్వాత సందేహాల నివృత్తి కోసం విదార్థులు ఉపాధ్యాయులకు ఫోన్ చేయాలన్నారు. విదార్థులు ఆన్‌లైన్ పాఠాలు వినే విధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు.

విధ్వంస రచనలో హైదరాబాద్ యువకుడు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): దేశంలో భారీ పేలుళ్లకు ప్రణాళిక రూపొందించిన కేసులో ఐదుగురు నిందితులపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) న్యూఢిల్లీలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలుచేసింది. నిందితుల్లో హైదరాబాద్ చాంద్రాయణగుట్టకు చెందిన అబ్దుల్లా బాసిత్ (26) మూడో నిందితుడిగా ఉన్నాడు. మార్చి 8న ఢిల్లీ పోలీస్ స్పెషల్‌సెల్ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్ఐఏ దర్యాప్తుచేపట్టింది. ఐసిస్ అనుబంధ సంస్థ ఇస్లామిక్ స్టేట్‌ఖోరసన్ ప్రొవైన్స్(ఐఎస్కేపీ) సభ్యులైన ఐదుగురు నిందితులపై దేశద్రోహం, ఉగ్రవాదం, పేలుళ్ల కుట్ర కేసులకు సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించింది. ఆఫ్గనిస్థాన్‌లో షెల్టర్ తీసుకుంటున్న ఐసిస్ హ్యాండ్లర్ హుజాయిఫల్ బకిస్తాని ఆదేశాలతో ఐసిస్ తరహాలో వరుస పేలుళ్లకు ఇతర నిందితులతో కలిసి బాసిత్ ఎ÷-లాన్‌చేశాడు. ఇందుకోసం భారీ మొత్తంలో ఐఈడీని సమకూర్చుకున్నారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర చేశారు. మహారాష్ట్రలోని పర్యాటక ప్రాంతాలే లక్ష్యంగా పేలుళ్లకు ప్రణాళిక రచించినట్టు ఎన్ఐఏ తన చార్జిషీట్‌లో పేర్కొన్నది.

మిగిలిన నిందితుల్లో శ్రీనగర్‌కు చెందిన జహనబీ సమి అలియాస్ దావూద్ ఇబ్రహీం అలియాస్ అబు మహ్మద్ అల్ హింద్ అలియాస్ అబు అబ్దుల్లా (36), అతడి భార్య హీనా బషీర్ బేగ్ (39), పుణె ఎరవాడకు చెందిన సందియ అన్వర్ షేక్ (20), ఖాండ్వాకు చెందిన నబీల్ సిద్దిక్ ఖత్రీ (27) ఉన్నారు.

కరోనాతో కర్నాటక మాజీ ఎమ్మెల్యే మృతి

బెంగళూరు,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): కర్ణాటకలోని భద్రావతి మాజీ ఎమ్మెల్యే, జేడీఎస్ నేత అప్పాజీ గౌడ కరోనాతో మరణించారు. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో శివమొగ్గలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరారు. ఆయన గత మూడు రోజులుగా శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. సమస్య తీవ్రమవడంతో డిస్టిక్ట్ మెక్‌జెన్ దవాఖానకు తలరించారు. చికిత్స పొందుతుండగా ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో గురువారం ఉదయం మరణించారు. ఆయన మృతితో జెడిఎస్ నేతలు సంతాపం తెలిపారు.

సింగరేణి కార్మికుడి మృతికి మంత్రి సంతాపం

నిర్మల్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5బీ గనిలో జరిగిన ప్రమాద ఘటనపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆరా తీశారు. ఈ సంఘటనపై ప్రాథమిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. గనిలో ప్రమాదం బాధాకరమని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో గని కార్మికుడు లింగయ్య మృతి చెందడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. బాధితుని కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి భరోసానిచ్చారు.

దేశంలో 38 లక్షలు దాటిన కేసులు

- 67వేలకు చేరుకున్న మరణాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా వైరస్ విజృంభణ రోజురోజుకీ పెరుగుతోంది. నిత్యం రికార్డు స్థాయిలో నమోదవుతున్న పాజిటివ్ కేసులు.. గత 24గంటల్లోనే అత్యధికంగా 11.70లక్షల శాంపిల్స్‌ను పరీక్షించగా 83,883 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. భారత్‌లో ఒకేరోజులో 80వేలకు పైగా కేసులు నమోదవడం ఇదే ప్రథమం. అంతేకాకుండా ప్రపంచంలో ఏ దేశంలోనూ ఒక్కరోజు వ్యవధిలో ఇన్ని కేసులు నమోదుకాలేదు. దీంతో గురువారం నాటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 38లక్షల 53వేలకు చేరింది. వీరిలో ఇప్పటికే 29.70లక్షల మందికి పైగా కోలుకోగా.. మరో 8లక్షలకు పైగా బాధితులు చికిత్సపొందుతున్నారు. బుధవారం మరో 68వేల మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 77.1శాతానికి చేరింది. కొవిడ్ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా మరో 1043 మంది కరోనా రోగులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 67,376కు చేరింది. ప్రస్తుతం భారత్‌లో కరోనా మరణాల రేటు 1.7శాతంగా కొనసాగుతోంది.

మద్యం ధరలను సవరిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, సెప్టెంబర్ 3: రాష్ట్రంలో మద్యం ధరలను సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దేశీయంగా తయారైన విదేశీ మద్యం ధరలను తగ్గించింది. మరోసారి ప్రీమియం లిక్కర్ ధరలను పెంచింది. రూ.150 కంటే తక్కువ ధర ఉన్న మద్యం ధరలను తగ్గించారు.90ఎంఎల్ రూ.190 నుంచి రూ.600 వరకు ఉన్న మద్యంపై ధరలను పెంచారు. 60ఎంఎల్ నుంచి 190 ఎంఎల్ వరకు ధరలు తగ్గించింది. రూ.190 నుంచి రూ.210 వరకు ఉన్న 180 ఎంఎల్ మద్యం ధరలను పెంచింది. అన్ని రకాల బీర్ల ధరలను రూ.30 మేర తగ్గించింది. ఐఎంఎఫ్ లిక్కర్, ఫారెన్ లిక్కర్, బీర్, వైన్ ధరల్లో మార్పులు చేసింది.

ఇంటర్ కాలేజీల్లోనూ ఆగని ఫీజుల దోపిడీ

ఫీజులు చెల్లిస్తేనే అడ్మిషన్లు ఓకే చేస్తున్న యాజామాన్యాలు

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): జంటనగరాల్లో ప్రైవేట్ స్కూళ్లు ఫీజుల దోపిడీలో ముందున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 10549 పాఠశాలలు ఉండగా, వీటిలో 30 లక్షల మంది వివిధ తరగతులు చదువుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో మూడు వేలకుపైగా ప్రైవేటు పాఠశాలలు ఉండగా, వీటిలో పది లక్షల మంది పిల్లలు ఉన్నారు.

ల్గ÷దరాబాద్ జిల్లాలోని ఏడు ప్రైవేటు పాఠశాలలపై ఫిర్యాదులు అందాయి. అధికారుల విచారణలో మూడు పాఠశాలలు అధికంగా ఫీజులు వసూలు చేసినట్లు నిర్ధారణ అయింది. ఇదే అంశాన్ని ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా వివరించాం. ఇకపై కూడా ఏదైనా స్కూలుపై ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేపడుతాం. అధిక ఫీజులు వసూలు చేసినట్లు నిర్ధారణ అయితే అట్టి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోం. ప్రభుత్వం కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేసుకునే అవకాశం కల్పించింది.

అంతకు మించి వసూలు చేస్తే చర్యలు తప్పవని విద్యాశాఖాధికారులు అన్నారు.

అలాగే కార్పొరేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ తరగతులకు కూడా ఫీజల దోపిడీ ఆగడం లేదు. ఫస్టియర్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం సెకండియర్‌కు చేరుకున్న వారిలో సెకండియర్‌కు అడ్మిషన్ రెన్యూవల్ చేయాలంటే తొలి విడతగా రూ.20 వేలు ఫీజు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అడ్మిషన్ రద్దు చేస్తామంటూ హెచ్చరించారు. పలు కార్పొరేట్ కాలేజీల్లో ఫస్టియర్ పూర్తి చేసుకుని సెకండియర్‌లోకి అడుగుపెడుతున్న అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రుల పరిస్థితి ఇదే. సెప్టెంబర్ 1 నుంచి ఇంటర్‌లో ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణకు ప్రభుత్వం అనుమతినిచ్చిన నేపథ్యంలో కార్పొరేట్ కాలేజీలు ఫీజులు పేరుతో వేధింపులకు దిగుతున్నాయి. క్లాసుల నిర్వహణ, ఫీజుల వసూలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఆన్‌లైన్ తరగతులకు ఆఫ్‌లైన్‌లో చెల్లించే మొత్తం ఫీజులను ఎలా చెల్లిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో గత విద్యా సంవత్సరం 2,00,332 మంది విద్యార్థులు ఫస్టియర్ పూర్తి చేసుకోగా.. మరో 2,03,948 మంది సెకండియర్ పూర్తి చేసుకున్నారు. ఇప్పటికే ఫస్టియర్ పూర్తి చేసుకుని సెకండియర్‌లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు అధికారికంగా ఇప్పటివరకు తరగతులు ప్రారంభం కాలేదు. కానీ.. కొన్ని కార్పొరేట్ కాలేజీలు ఆన్‌లైన్ క్లాసుల పేరుతో ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్రంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం ఫీజులో 50 శాతం తొలి విడతగా చెల్లించాలని, లేదంటే అడ్మిషన్ రద్దు చేస్తామన్న కాలేజీల హెచ్చరికలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాలేజీలు తెరవకముందే అప్పుడే 50 శాతం ఫీజు ఎలా చెల్లిస్తామని వాపోతున్నారు. నిజానికి ఫస్టియర్‌లో చేరిన విద్యార్థి అడ్మిషన్ ఆటోమెటిక్‌గా సెకండియర్‌కు రెన్యూవల్ అవుతుంది.

నైపెర్ మొహాలి మరియు రాయ్ బరేలీల పనితీరును వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించిన - శ్రీ గౌడ మరియు శ్రీ మాండవియా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:మొహాలీ మరియు రాయ్ బరేలీలలో ఉన్న జాతీయ ఫార్మాస్యూటికల్ విద్యా, పరిశోధనా సంస్థ (నైపెర్) పనితీరుపై కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి శ్రీ డి. వి. సదానంద గౌడ మరియు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ మన్ సుఖ్ మాండవీయ, నిన్న వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శి, డాక్టర్ పి. డి. వాఘేలాతో పాటు ఫార్మాస్యూటికల్స్ విభాగానికి చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ గౌడ మాట్లాడుతూ, రాబోయే బల్క్ డ్రగ్ మరియు వైద్య పరికరాల పార్కుల అభివృద్ధిలో నైపెర్ సంస్థలకు ఎంతో ముఖ్య పాత్ర ఉందని పేర్కొన్నారు. టిబి, మలేరియా, కాలా అజార్, క్యాన్సర్, మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధుల నివారణకు అవసరమైన ఔషధాల ఆవిష్కరణపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఔషధాల పునర్వినియోగం మరియు ఔషధాల అభివృద్ధి వంటి ఇతర అంశాలపై కూడా దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ప్రస్తుత ప్రభుత్వం ఆర్ డి. పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నందున, మొహాలీ లో ఉన్న నైపెర్ వంటి సంస్థలు, తమ స్వంత సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

పరీక్ష, కన్సల్టెన్సీ మరియు ఇంక్యుబేషన్ సెంటర్ల వంటి సేవలను విస్తరించడం ద్వారా పరిశ్రమలకు ముఖ్యంగా ఎమ్.ఎస్.ఎమ్.ఈ. లకు మద్దతు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన చెప్పారు. ఆదాయాన్ని పెంపొందించే ప్రతి అవకాశాలను అన్వేషించాలనీ, నైపెర్ సంస్థలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా అభివృద్ధి చెందాలనీ, ఆయన సూచించారు. పరిశ్రమలు, విద్యా సంస్థల అనుసంధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ, ఇది నైపెర్ సంస్థలు కలిగి ఉన్న పేటెంట్లను వాణిజ్య నరళిలో వినియోగించుకోడానికి ఉపయోగపడుతుందనీ ఆయన పేర్కొన్నారు.

ప్రజల శ్రేయస్సుపై పెద్దగా ప్రభావాన్ని చూపే పరిశోధన పనులకు ప్రాధాన్యత ఇచ్చి వేగవంతం చేయాలని శ్రీ మన్ సుఖ్ మాండవియా సూచించారు.

నైపెర్, మొహాలి డైరెక్టర్ ఇన్ చార్జిగా వ్యవహరిస్తున్న, నైపెర్, రాబరేలి, డైరెక్టర్, డాక్టర్ ఎస్.జె.ఎస్. ఫ్లోరా ఈ సందర్భంగా, నైపెర్, మొహాలి మరియు రాబరేలికి సంబంధించిన వివిధ అంశాలను సంక్షిప్త ప్రదర్శన ద్వారా వివరించారు. ఫార్మసీ రంగంలో, ఎన్.ఐ.ఆర్.ఎఫ్. ప్రకటించిన ర్యాంకుల జాబితాలో, నైపెర్ మొహాలీ తృతీయ స్థానాన్ని సాధించగా, నైపర్ రాయబరేలీ 18వ స్థానాన్ని సాధించినట్లు ఆయన తెలియజేశారు. అన్ని భద్రతా జాగ్రత్తలతో 2020 సెప్టెంబర్ 28వ తేదీన నైపెర్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష జరుగుతుందనీ, అక్టోబర్ నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందనీ, ఆయన వివరించారు.

జాతీయ ఫార్మాస్యూటికల్ విద్య మరియు పరిశోధనా సంస్థ (నైపెర్) - ఔషధ శాస్త్రాలలో ఒక జాతీయ స్థాయి సంస్థ. ఔషధ శాస్త్రాలలో అధునాతన అధ్యయనాలు మరియు పరిశోధనలకు ఒక శ్రేష్ఠమైన కేంద్రంగా రూపొందించాలనే ఉద్దేశ్యంతో దీనిని నెలకొల్పడం జరిగింది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా మొహాలి, అహ్మదాబాద్, హైదరాబాద్, రాయ్ బరేలి, గౌహతి, హాజీపూర్, కోల్‌కతాలలో ఏడు నైపర్ సంస్థలు ఉన్నాయి. నైపర్ ను, భారత ప్రభుత్వం "జాతీయ ప్రాముఖ్యత గల సంస్థ" గా ప్రకటించింది.

భూగర్భశాస్త్రం, ఖనిజవనరుల రంగంలో పరస్పర సహకారానికి ఇండియా, ఫిన్లాండ్‌ల మధ్య అవగాహనా ఒప్పందాన్ని ఆమోదించిన కేంద్ర కేబినెట్.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్, భూగర్భశాస్త్రం, ఖనిజవనరుల రంగంలో పరస్పర సహకారానికి భారత ప్రభుత్వ గనుల శాఖ కు చెందిన జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కు, ఫిన్లాండ్ ప్రభుత్వ ఉపాధి ఆర్థిక శాఖకు చెందిన జియలాజికల్ సర్వే ఆఫ్ ఫిన్లాండ్ కు మధ్య అవగాహనా ఒప్పందానికి ఆమోదం తెలిపింది.

ఈ ఒప్పందం భూ గర్భ శాస్త్రం, శిక్షణ, ఖనిజాల అన్వేషణ, ఖనిజం ఏ మేరకు సరిపోతుందన్న దానిపై విశ్లేషణ, 3/4 డి మోడలింగ్, భూప్రకంపనలు, ఇతర భూభౌతిక సర్వేలలో పరస్పర సహకారానికి వీలు కల్పిస్తుంది.

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఫిన్లాండ్ కు మధ్య శాస్త్ర విజ్ఞాన సంబంధాలను బలోపేతం చేయడానికి దీనిని నిర్దేశించారు.

పరస్పర ఆర్థిక, సామాజిక పర్యావరణ ప్రయోజనం కోసం , ఈ ఒప్పందంలో పాల్గొంటున్న పక్షాల మధ్య భూగర్భ శాస్త్ర రంగంలో సహకారాన్ని ప్రోత్సహించడానికి , ఒక ఫ్రేమ్‌వర్క్ ను, వేదికను అందించడం ఈ అవగాహన ఒప్పందం లక్ష్యం. అలాగే భూగర్భ శాస్త్రం , ఖనిజ వనరుల రంగాలలో అన్వేషణ , మైనింగ్ ను ప్రోత్సహించడానికి భౌగోళిక డేటా నిర్వహణ సమాచార వ్యాప్తిపై అనుభవాలను పంచుకోవడానికి ఇది ఉపకరిస్తుంది.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) భారత ప్రభుత్వానికి చెందిన అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన భూ విజ్ఞాన సంస్థ. ఇది జాతీయ స్థాయిలో భూగర్భ శాస్త్ర విజ్ఞాన సమాచారాన్ని , ఖనిజ వనరులకు సంబంధించిన సమాచారాన్ని రూపొందించి , ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతీకరిస్తుంటుంది. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి ఈ సంస్థ క్షేత్రస్థాయి సర్వేలు, గగనతల సర్వే, సముద్రతల సర్వే, ఖనిజాల లభ్యత, పరిశోధన, బహుళ భూ విజ్ఞాన, భూ సాంకేతిక, భూ పర్యావరణ, ప్రకృతి విపత్తుల సర్వేలు, గ్లేసియాలజీ, భూ ప్రకంపనల అధ్యయనం, మౌలిక పరిశోధనల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఫిన్లాండ్ కు బహుళ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సమ్మిళితం చేయడం, ఖనిజాల అన్వేషణ, 3/4 డి మోడలింగ్ పై ప్రత్యేక దృష్టితో విశ్లేషించడంలో నైపుణ్యం కలిగి ఉంది. అలాగే విపత్తుల నిర్వహణ, పర్యావరణ ప్రభావ అంచనా రూపొందించడం, సామాజిక ఆర్థిక అంశాల ప్రాధాన్యత,నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. దీనిని జిఐఎస్ ఆధారిత నమూనాలో కనీస పరిజ్ఞానం కలవారు ఉపయోగించవచ్చు.

ఆదేశాలు వస్తే సేవలు ప్రారంభిస్తాం

-పాస్‌పోర్టు సమాచార అధికారి

మెదక్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): అధికారుల నుంచి ఆదేశాలు రాగానే పాస్‌పోర్టు సేవలను మళ్లీ మొదలు పెడతామని అధికారులు అంటున్నారు. కరోనా కారణంగా మార్చి 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్టు కేంద్రాలు మూతపడ్డాయి. ఈనెల నుంచి కొన్ని జిల్లాల్లో పాస్‌పోర్టు జారీ పక్రియ సేవలు ప్రారంభమయ్యాయి. మెదక్ జిల్లాలో త్వరలో అందుబాటులోకి వస్తాయని పాస్‌పోర్టు ఇన్పర్మేషన్ ఆఫీసర్ కిశోర్ తెలిపారు. అయితే కరోనా నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు.

కరోనా క

శ్రీ నారాయణ గురూ జీ జయంతి సందర్భంగా ఈరోజు ఆయనకు నివాళులర్పించిన కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్‌షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: సంఘసంస్కర్తగా , ఆధ్యాత్మిక నాయకుడిగా , సమానత్వం, సోదరభావానికి బలమైన మద్దతుదారులైన స్వామి శ్రీ నారాయణ గురు కేరళలో వివక్ష, అన్యాయానికి వ్యతిరేకంగా సామాజిక సంస్కరణకు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారు"

" స్వామి శ్రీ నారాయణ గురూ జీ అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం , వారికి విద్యను అందించడానికి జరిపిన నిరంతర కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని" అన్నారు.

" స్వామి శ్రీ నారాయణ గురూజీ తాత్వికత, బోధలు, ఆలోచనలు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది జీవితాలను సుసంపన్నం చేస్తూనేఉంటాయి"

కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్‌షా ఈరోజు శ్రీనారాయణ గురూజీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఇందుకు సంబంధించి ఆయన ఒక ట్వీట్ చేస్తూ, " సంఘసంస్కర్తగా , ఆధ్యాత్మిక నాయకుడిగా , సమానత్వం, సోదరభావానికి బలమైన మద్దతుదారులైన స్వామి శ్రీ నారాయణ గురు కేరళలో వివక్ష, అన్యాయానికి వ్యతిరేకంగా సామాజిక సంస్కరణకు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారు" అని ఆయన పేర్కొన్నారు..

స్వామి శ్రీ నారాయణ గురూ జీ అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం , వారికి విద్యను అందించడానికి జరిపిన నిరంతర కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు.

స్వామి శ్రీ నారాయణ గురూజీ తాత్వికత, బోధలు, ఆలోచనలు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది జీవితాలను సుసంపన్నం చేస్తూనేఉంటాయి అని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు.

ముద్రణకు సంబంధించిన కార్యకలాపాలపై ఆర్థికపరమైన సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:అన్ని మంత్రిత్వ శాఖలు / విభాగాలు / ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ రంగ బ్యాంకులు గతంలో ముద్రించిన క్యాలెండర్లు, డైరీలు వంటి ఇతర సామాగ్రిని ఇప్పుడు డిజిటల్ రూపంలో మాత్రమే రూపొందించాలి.

డిజిటల్ లేదా ఆన్‌లైన్ పద్ధతులను ఉపయోగించడానికి మంత్రిత్వ శాఖలు / విభాగాలు / ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు ప్రభుత్వానికి చెందిన అన్ని ఇతర సంస్థలు వినూత్న మార్గాలను అవలంబించాలి.

ఖనీబబివట నాని: 02 నాఇఖ 2020 3:56ఖఓ ఎఎ ఖఎః ఊఎటవతీఐఎజీట

ఉత్పాదకత కోసం డిజిటల్ ఫోర్సు –మల్టిప్లెయర్ లను అమలుపరిచే దిశగా ప్రపంచం ఎక్కువగా కదులుతున్న పరిస్థితుల నేపథ్యంలో, భారత ప్రభుత్వం కూడా ఈ ఉత్తమ పద్ధతిని అనుసరించాలని నిర్ణయించింది.

ఏ మంత్రిత్వ శాఖలు / విభాగాలు / ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు ప్రభుత్వానికి చెందిన అన్ని ఇతర సంస్థలు రాబోయే సంవత్సరంలో వాల్ క్యాలెండర్లు, డెస్కు టాప్ క్యాలెండర్లు, డైరీలు వంటి మరి ఏ ఇతర వస్తువులను ముద్రించడం కోసం ఎటువంటి కార్యాచరణ చేపట్టకూడదు.

అటువంటి కార్యకలాపాలన్నీ డిజిటల్ మరియు ఆన్ లైన్ విధానంలోనే చేపట్టాలి.

ఇటువంటి విషయాలలో వినూత్న పద్ధతులను చేపట్టడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. ప్రణాళిక, షెడ్యూలింగ్ మరియు అంచనా కోసం సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ఆర్థికంగా, సమర్థవంతంగా మరియు ప్రభావవంతంగా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఆయన పాలనా విధానం ఎల్లప్పుడూ సాంకేతికతను ఒక శక్తివంతమైన విధానంగా భావించారు. మన పనిలో సాంకేతికతను సమగ్రపరచడం ఆయన దృష్టి కోణానికి అనుగుణంగా ఉంటుంది.

అందువల్ల, గతంలో భౌతిక రూపంలో ముద్రించిన అన్ని క్యాలెండర్లు, డైరీలు, షెడ్యూలర్లు వంటి ఇతర సామాగ్రిని ఇప్పుడు డిజిటల్ రూపంలో తయారుచేయాలి. కాఫీ టేబుల్ పుస్తకాల ముద్రణ కూడా నిలిపివేసి, ఈ –పుస్తకాల సరైన ఉపయోగాన్ని ప్రోత్సహించాలి. అన్ని మంత్రిత్వ శాఖలు / విభాగాలు / ప్రభుత్వ రంగ సంస్థలు / ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు ప్రభుత్వానికి చెందిన అన్ని ఇతర సంస్థలు డిజిటల్ లేదా ఆన్‌లైన్ పద్ధతులను ఉపయోగించటానికి వినూత్న మార్గాలను అవలంబించాలి. భౌతిక క్యాలెండర్లు లేదా డైరీల మాదిరిగానే ఫలితాన్ని సాధించే వినూత్న డిజిటల్ మరియు ఆన్ లైన్ పరిష్కారాలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని ఆచరణలో పెట్టాలి

1.9.2020 నుండి 31.12.2020 వరకు చేసే ఎగుమతులపై ఎగుమతిదారులకు అందుబాటులో ఉన్న ఎంఈఐఎస్ ప్రయోజనాలపై పరిమితి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:'మర్చండైస్ ఎక్స్‌పోర్ట్ ఫ్రమ్ ఇండియా స్కీమ్' (ఎంఈఐఎస్) కింద ఇప్పటి వరకు అందిస్తున్న రివార్డులపై పరిమితి విధించబడింది. దీనికి సంబంధించి నిన్న సాయంత్రం ఒక నోటిఫికేషన్ జారీ చేయబడింది. డైరెక్టరేట్ జనరేట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. దీని ప్రకారం, ఎంఈఐఎస్ పథకం కింద 1.9.2020 నుండి 31.12.2000 మధ్య కాలంలో చేసే ఎగుమతులపై ఐఈసీ హోల్డర్‌కు మంజూరు చేయగల మొత్తం రివార్డు ఒక్కో ఐఈసీకి రూ.2 కోట్లు మించకుండా పరిమితి విధించారు. దీనికి తోడు 1.09.2020 తేదీ నుంచి సంవత్సరం కాలానికి ముందు గాను ఎటువంటి ఎగుమతులు జరపని ఐఈసీ కలిగిన ఎగుమతిదారులు లేదా సెప్టెంబర్ 1

ఆ తరువాత ఏదైనా కొత్త ఐఈసీలు పొందిన వారు ఎంఈఐఎస్ పథకం కింద క్లయిములు సమర్పించడానికి అర్హులు కాదని ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. ఈ ఎంఈఐఎన్ పథకం 1.1.2021వ తేదీ నుంచి ఉపసంహరించబడుతుంది. 1.9.2020 నుండి 31.12.2020 మధ్య కాలానికి ఎంఈఐఎస్ కింది మొత్తం క్లయిమ్‌లు కూడా ప్రభుత్వం నిర్ధేశించిన మొత్తం కేటాయింపులు రూ.5,000 కోట్లకు మించకుండా చూసేందుకు గాను.. రానున్న రోజుల్లో ఈ సీలింగ్‌ను మరింతగా తగ్గించే అవకాశం ఉంది. తాజా సవరణతో ఎంఈఐఎస్ యొక్క ఎగుమతిదారుల క్లయిమ్‌లలో 98 శాతం ప్రభావితం కావని అంచనా. ప్రభావితం కాని ఎగుమతిదారులు తమ ఉత్పత్తుల ధరల విషయంలో ఇప్పటికే ఎంఈఐఎస్ ను ప్రతిబింబించిన కారణంగా వారు కొత్తగా ఎటువంటి మార్పును లేదా అనిశ్చితిని ఎదుర్కోరు. ఎందుకంటే ఉత్పత్తుల కవరేజ్ లేదా ఎంఈఐఎస్ రేట్లు మార్చబడవు. ఎంఈఐఎస్ ముగింపు తేదీ గురించి 4 నెలల ముందస్తు నోటీసు జారీ చేయడం.. భవిష్యత్ ధరల నిర్ణయానికి తగిని విధంగా కచ్చితత్వాన్ని అందిస్తుంది.

మంచి నాణ్యమైన వస్త్ర రంగంలో సహకారం కోసం భారతదేశం మరియు జపాన్ మధ్య అవగాహన ఒప్పందాన్ని కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది

న్యూఢిల్లీ,సెప్టెంబర్3జపాన్ మార్కెట్ కోసం భారతీయ వస్త్రాలు, దుస్తుల నాణ్యతను మెరుగుపరచడం, పరీక్షించడం కోసం భారతదేశానికి చెందిన వస్త్రాల కమిటీ మరియు జపాన్ కు చెందిన నిస్సెన్‌కెన్ క్వాలిటీ ఎవాల్యుయేషన్ సెంటర్ మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. .

సాంకేతిక వస్త్రాలతో సహా ఇతర వస్త్రాలు, దుస్తుల ఉత్పత్తులు మరియు దేశవిదేశాలలోని ఖాతాదారులు / కొనుగోలుదారులతో పరస్పరం ఆమోదయోగ్యమైన ఇతర ఉత్పత్తులను తమ తరఫున భారతదేశంలో పరీక్ష మరియు తనిఖీ సేవలు నిర్వహించడంలో సహకరించడానికి వీలుగా వస్త్రాల కమిటీని నియమించుకోడానికి జపాన్ కు చెందిన నిస్సెన్కెన్ క్వాలిటీ ఎవాల్యుయేషన్ సెంటర్ కు ఈ అవగాహనా ఒప్పందం అనుమతిస్తుంది.

శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో మళ్లీ మంటలు

మహబూబ్‌నగర్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): శైలంలోని ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రంలో మళ్లీ మంటలు అంటుకున్నాయి. విద్యుత్ తీగలను డీసీఎం వ్యాన్ తగలడంతో మంటలు అంటుకున్నాయి. భారీ శబ్దాలతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో భయభ్రాంతులకు గురైన విద్యుత్ ప్లాంట్ సిబ్బంది గట్టిగా అరుస్తూ బయటకు పరుగులు తీశారు. శ్రీశైలంలోని ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రంలో మళ్లీ మంటలు అంటుకున్నాయి. విద్యుత్ తీగలను డీసీఎం వ్యాన్ తగలడంతో మంటలు అంటుకున్నాయి. భారీ శబ్దాలతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో భయభ్రాంతులకు గురైన విద్యుత్ ప్లాంట్ సిబ్బంది గట్టిగా అరుస్తూ బయటకు పరుగులు తీశారు.

ఎం.ఎస్.ఎం.ఇ.లకు సకాలంలో చెల్లింపులపై కేంద్రప్రభుత్వం చొరవ చారిత్రాత్మకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: సూక్ష్మ, చిన్న మధ్యతరహా సంస్థలకు (ఎం.ఎస్.ఎం.ఇ.లకు) చెల్లింపులకు సంబంధించి దీర్ఘకాలంగా నెలకొన్న సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ పథకం కింద, ప్రభుత్వ సంస్థలు 45 రోజుల్లోగా చెల్లింపులు జరపాలని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.

ఈ ప్రకటనకు అనుగుణంగా ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రిత్వ శాఖ కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంది. ఈ అంశాన్ని సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లింది. ఇదే విషయమై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను (సి.పి.ఎస్.ఇ.లను) రాష్ట్రప్రభుత్వాలను కార్యోన్ముఖం చేసింది. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధిపతుల దృష్టికి సమస్యను తీసుకెళ్లింది.

ఈ విషయంలో మంత్రిత్వ శాఖ ఎంతో చొరవతో తీసుకున్న మరికొన్ని చర్యలను ప్రస్తావించవలసి ఉంది. చెల్లింపులు, పెండింగ్ బకాయిల విషయంలో నెలసరి నివేదికలను సునాయాసంగా, క్రమం తప్పకుండా, నిరాటంకంగా తయారు చేసేందుకు వీలుగా ప్రత్యేకమైన ఆన్ లైన్ రిపోర్టింగ్ వ్యవస్థను ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రిత్వ శాఖ రూపొందించింది. ఈ వ్యవస్థ ద్వారా అందిన సమాచారం ప్రకారం గత 3 నెలల కాలంలో వివిధ మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు 6,800కోట్ల రూపాయల మేర చెల్లింపులు జరిపాయి. చాలావరకు మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తాము జరపాల్సిన నెలసరి చెల్లింపులలో నాలుగింట మూడవ వంతు మెత్తాన్ని అదే నెలలో చెల్లించినట్టు తెలుస్తోంది. మిగిలిన మొత్తం సాధారణ వ్యాపార వ్యవధిలోగా లేదా 45రోజుల్లోగా చెల్లింపు జరగవచ్చని భావిస్తున్నారు.

క్రమంతప్పకుండా నివేదికలు తెప్పించుకోవడం, చెల్లింపులు చేయించడంలో రాష్ట్రప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు చురుకుగా సంప్రదింపులు సాగుతూవస్తున్నాయి. ఇదే విషయమై రాష్ట్రాల స్పందనకోసం ఇదే తరహాలో ఆన్ లైన్ రిపోర్టింగ్ వ్యవస్థను కూడా రూపొందించారు.

అంతే కాక, ఏదైనా కొనుగోలు సంస్థ... గడువులోగా కాక ఆలస్యంగా చెల్లింపులు జరిపిన పక్షంలో ఆలస్యానికి గాను నెలకు ఒకశాతం చొప్పున వడ్డీని పెనాల్టీ విధించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ వ్యవహారాల విభాగం ఉత్తర్వు జారీ చేసింది. ఇది కేంద్రం ప్రత్యేకంగా చూపిన మరో చొరవ.

ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం చారిత్రాత్మక స్థాయిలో మరో చొరవ చూపింది. ఎం.ఎస్.ఎం.ఇ.లకు బిల్లుల విషయంలో డిస్కౌంట్ అందించేందుకు రూపొందించిన ట్రెడ్స్ ఆన్ లైన్ వేదికను కార్యోన్ముఖం చేయడానికి సంబంధించిన ఆన్ బోర్డింగ్ చార్జీలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మాఫీ చేసింది. ఇదివరకు ఎం.ఎస్.ఎం.ఇ.లు. 10వేల రూపాయల చొప్పున ట్రెడ్స్ వ్యవస్థ ఏజెన్సీలకు చెల్లించాల్సి వచ్చేది. ప్రభుత్వం ప్రకటించిన ఈ మాఫీ 2021వ సంవత్సరం మార్చి నెలాఖరువరకూ చలామణిలో ఉంటుంది. చాలా వరకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, పలు ప్రైవేటు కంపెనీలు కూడా ఇప్పటికే ట్రెడ్స్ యంత్రాగాన్ని వినియోగించుకుంటున్నాయి.

ట్రెడ్స్ సదుపాయంపై చిన్నపరిశ్రమల అభివృద్ధి సంస్థ రూపొందించిన బ్రోచర్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. ఎం.ఎస్.ఎం.ఇ.ల సరఫరాదార్లు తక్కువ వడ్డీతో రుణాన్ని అందుకునేందుకు ట్రెడ్స్ దోహదపడుతుంది.

ఎం.ఎస్.ఎం.ఇ.ల వ్యాపారాన్ని మరింత సులభతరం చేయడానికి వాటి రిజిస్ట్రేషన్ కు సంబంధించి సంబంధిత మంత్రిత్వ శాఖ వెబ్ పోర్టల్ జటఎజీఎ (ష్ట్రబిబిజూబ:// బీటఎజీఎతీవణతిబబితీజీబితినీని.ణనీల.తిని/)ను,.. ఖీవఆూ, ఉవఓలతో సమీకృతం చేస్తున్నారు. అందువల్ల,.. ప్రభుత్వ అధీనంలోని వెబ్ పోర్టల్ లోనే ఎం.ఎస్.ఎం.ఇ.లు తమ పేర్లు రిజిస్టర్ చేసుకుంటేనే వాటికి ప్రయోజనం చేకూరుతుంది. ఖీవఆూ, ఉవఓ ప్లాట్ ఫాంలతో వెబ్ పోర్టల్ సమీకృతమయ్యే ప్రక్రియ దానంతట అదే జరిగిపోతుంది. అంటే ఎం.ఎస్.ఎం.ఇ.లను ఆన్ లైన్ ద్వారానే, పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్న మాట. ఇది పూర్తిగా కాగిత రహితం. స్వయం ప్రకటిత వివరాల ప్రాతిపతికగానే జరుగుతుంది. రుజువుగా ఎలాంటి పత్రాలు సమర్పించవలసిన అవసరం లేదు.

కేవలం ఉదయం రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ఎం.ఎస్.ఎం.ఇ.లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. 2020వ సంవత్సరం సెప్టెంబర్ 1నాటికి దాదాపు 4లక్షలమేర రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ వ్యవస్థను గత జూలై నెలలో ప్రారంభించిన తర్వాత ఇప్పటివరకూ ఈ రిజిస్ట్రేషన్లు జరిగాయి.

రిజిస్ట్రేషన్లకు సహాయ పడతామంటూ కొన్ని నకిలీ వెబ్ సైట్లు డబ్బు వసూలు చేస్తున్నాయని, ఈ విషయంలో సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామిక వాణిజ్య వేత్తలు అప్రమత్తంగా ఉండాలని ఎం.ఎంస్.ఎం.ఇ.ల మంత్రిత్వ శాఖ హెచ్చరిస్తోంది. ప్రభుత్వ వెబ్ సైట్ల ద్వారానే రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

ఎం.ఎస్.ఎం.ఇ.లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లింపుల 45రోజుల వ్యవధిలోగా జరిపేందుకు 2006వ సంవత్సరపు ఎం.ఎస్.ఎం.ఇ.ల అభివృద్ధి చట్టం వీలు కల్పిస్తోంది. అయినా,..ఎం.ఎస్.ఎం.ఇ.లకు సరుకులు, సేవలు అందించే సరఫరాదార్లకు మాత్రం నిర్దేశించిన గడువులోగా చెల్లింపులు అందలేదని తెలిసింది. ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు ఈ కాలపరిమితిలోగా చెల్లింపులు జరపనందున ఎం.ఎస్.ఎం.ఇ.లకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ ఇబ్బందులు తొలగించేందుకే ప్రభుత్వం ఎంతో చొరవతో అనేక చర్యలు తీసుకుంది.

చైనాకు మరోషాక్..

పబ్‌జీ గేమ్ నిషేధం..
మొత్తం 118 మొబైల్ యాప్‌లు బ్లాక్
కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): సరిహద్దుల్లో చైనాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పబ్జీ సహా 118 చైనా మొబైల్ యాప్స్‌ను కేంద్ర ప్రభుత్వం బుధవారం నిషేధించింది. భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రత, రక్షణ, ప్రజల భద్రత నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం సెక్షన్ 69ఏ కింద భారత సార్వభౌమాధికారం, సమగ్రత, భద్రతకు ముప్పుగా మారిన 118 మొబైల్ గేమ్స్‌ను నిషేధించినట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా నిషేధం విధించిన 118 మొబైల్ యాప్స్‌లో పబ్జీ మొబైల్ నోర్డిక్ మ్యాప్‌కు చెందిన లివిక్, పబ్జీ మొబైల్ లైట్, విచాట్ వర్క్, విచాట్ రీడింగ్ వంటివి ఉన్నాయి. వీటిలో ఎక్కువగా చైనాకు చెందిన మొబైల్స్ గేమ్ యాప్స్ ఉన్నాయి. దేశంలో పబ్‌జీ గేమ్ ఆడేవారు 3.3 కోట్ల మంది ఉన్నట్లు నివేదిక ద్వారా తెలుస్తున్నది. కాగా ఈ మొబైల్స్ యాప్స్ ద్వారా దేశ, పౌరుల సమాచారం చైనాకు చేరుతున్నట్లు కేంద్రం అనుమానిస్తున్నది. ఈ నేపథ్యంలో దేశ సైబర్‌స్పేస్ భద్రత, సార్వభౌమత్వానికి సవాల్‌గా మారిన చైనాకు చెందిన 118 మొబైల్స్ యాప్స్‌పై కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ తాజాగా నిషేధం విధించింది. ఇప్పటికే రెండు దఫాలుగా టిక్‌టాక్ సహా చైనాకు చెందిన పలు మొబైల్స్ యాప్స్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధించిన సంగతి తెలిసిందే. జూన్ 15న లడఖ్‌లోని గల్వాన్ లోయ వద్ద చైనా ఘర్షణలో 20 మంది భారత్ జవాన్లు అమరులైన అనంతరం తొలుత 59, మరోసారి 49 చైనా మొబైల్స్ యాప్స్‌ను భారత్ నిషేధించింది. తాజాగా బుధవారం మరో 118 చైనా యాప్స్‌పై వేటు వేయడంతో నిషేధించిన చైనా యాప్స్ సంఖ్య 226కు చేరింది. దేశంలో యువత పబ్‌జీ గేమ్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించి నిషేధించింది. దానితో పాటు దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు విఘాతకరమైన కార్యకలాపాలు సాగిస్తున్నట్లు సమాచారం ఉన్న 118 మొబైల్ యాప్‌లను బ్లాక్ చేయాలని నిర్ణయించింది. భారత్ ,చైనా సరిహద్దులో లదాఖ్ వద్ద ఇరు దేశాల మధ్య తాజా ఉద్రిక్తతలు తలెత్తిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటం గమనార్హం.

పోలీసులకు సవాల్‌గా మావోయిస్ట్ భాస్కర్

కూంబింగ్ చేపట్టినా దక్కని ఆచూకీ
జిల్లాలో మావోయిస్టుల కదలికలపై ఆరా
డీజీపీ మహేందర్‌రెడ్డి మరోమారు పర్యటనపై ఉత్కంఠ

ఆసిఫాబాద్,సెప్టెంబర్2(ఆర్ఎన్ఎ): జిల్లాలోని తిర్యాని అడవుల్లో ఇటీవల మావోయిస్టు నేత అడెల్లు అలియాస్ భాస్కర్ సంచరించడంతో పోలీసులు పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహించారు. భాస్కర్ డైరీలో లభించిన సమాచారం మేరకు జిల్లాలో కొంతమంది గిరిజన నాయకులు మావోయిస్టులకు సహకరిస్తున్నారనే విషయం బయటపడింది. దీంతో పోలీసులు జిల్లాలో పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మాయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారం ఆడెల్లు అలియాస్ భాస్కర్ ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. భాస్కర్‌తో పాటు అతని దళాన్ని పట్టుకునే లక్ష్యంగా పోలీసుల కూంబింగ్ ఆపరేషన్ పెద్ద ఎత్తున చేపట్టారు. చిక్కినట్టే చిక్కి తప్పించుకుంటూ భాస్కర్ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. భాస్కర్ ఆధ్వర్యంలో యాక్షన్ టీమ్ ఆదిలాబాద్ జిల్లా అదవుల్లో కొన్నాళ్లుగా మకాం వేసినట్లు నిర్ధారించుకున్నారు. కొత్త రిక్రూట్‌మెంట్‌తో దళాలను బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రిక్రూట్‌మెంట్ పెరిగితే పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందని భావిస్తున్న పోలీసులు అణచివేసే దిశగా ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. మరోవైపు మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోతారని వస్తున్న వదంతుల నేపథ్యంలో డీజీపీ మహేందర్ రెడ్డి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.జిల్లాలో డీజీపీ మహేందర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సత్యనారాయణలతోపాటు పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మావోయిస్టు నేత గణపతి కుటుంబ సభ్యులతో చర్చించేందుకు డీజీపీ జిల్లాకు వచ్చినట్లుగా తెలుస్తోంది. గణపతితో పాటు మరికొంత మంది ముఖ్యమైన మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్ ,మల్లా రాజిరెడ్డి, తిరుపతి, కదారి సత్యనారాయణ కూడా లొంగిపోతున్నట్లు సమాచారం. మావోయిస్టు భాస్కర్ కొద్ది రోజుల క్రితం వరకూ పెద్దగా పరిచయం లేని ఆ పేరు మోస్ట్ వాంటెడ్ అయిపోయింది. అతనితో పాటు దళాన్ని పట్టుకునేందుకు పోలీసులు అడవులను జల్లెడ పడుతున్నారు. ధైర్యంగా ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. 10వ తరగతి వరకూ బోథ్‌లోనే చదివిన భాస్కర్ ఆ తర్వాత నిర్మల్‌లో ఇంటర్ చేశారు. ఆ సమయంలోనే రాడికల్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. నక్సల్ ఉద్యమంవైపు ఆకర్షితులయ్యారు. అంతకుముందు విద్యార్థి దశలోనే 1989 కాలంలో భూపోరాటాలు విస్తతంగా జరుగుతున్న సమయంలో అందులో పాల్గొన్నారు. 1994 నుంచి 1995లో దళంలోకి ప్రవేశించాడు. బోథ్ దళ సభ్యుడిగా పని చేసి అక్కడి నుంచి ఇంద్రవెల్లి దళం డిప్యూటీ కమాండర్‌గా ఎదిగాడు. అక్కడి నుంచి కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోకి వెళ్లాడు.

భారత్‌లో కరోనా బీభత్సం

మరో 80 వేల కేసులు నమోదు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వైరస్ విజృంభణ ఆగడం లేదు. ప్రపంచ దేశాల్లో ఎక్కువ కరోనా కేసులు ఉన్నప్పుడు భారత్‌లో చాలా తక్కువ పాజిటివ్ కేసులు నమోదు అవుతూ వచ్చాయి. ప్రస్తుతం ఇండియాలో కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా ఒక్కరోజే 78357 కొత్త కేసులు నమోదయ్యాయి. దీనితో దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 3769524కు చేరింది. వీరిలో ఇప్పటికే 29లక్షల మంది కోలుకోగా మరో 8లక్షల యాక్టీవ్ కేసులు ఉన్నాయి. వైరస్ కారణంగా కొత్తగా మరో 1045 మంది ప్రాణాలు విడువగా మొత్తం మరణాల సంఖ్య 66333కు చేరింది. దేశవ్యాప్తంగా మంగళవారం ఒక్కరోజే 1012367 కరోనా టెస్టులు చేసినట్లు ఐసీఎంఆర్. ఫలితంగా మొత్తం టెస్ట్ల సంఖ్య 4 కోట్ల 43 లక్షలకు చేరింది. కరోనా మహమ్మారి కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. రికవరీ అయ్యేవారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దేశవ్యాప్త రికవరీ రేటు 76.98 శాతంగా ఉండగా డెత్ రేటు 1.76 శాతానికి పడిపోయింది. ఢిల్లీలో కరోనా మళ్లీ పెరుగుతోంది. కొత్తగా 2.3వేల కేసులొచ్చాయి. జులై నుంచి ఇప్పటివరకూ ఒకే రోజు ఇన్ని ఎక్కువ కేసులు రావడం ఇదే తొలిసారి. ఫలితంగా ఢిల్లీ రికవరీ రేటు 88.5 శాతానికి పడిపో యింది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక కరోనా కేసులున్న దేశాల్లో... అమెరికా బ్రెజిల్ తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. వచ్చే వారం రోజుల్లో అత్యధిక కేసుల్లో బ్రెజిల్ని వెనక్కి నెట్టి ఇండియా రెరడో స్థానానికి వెళ్లేలా ఉంది. అలాగే కొత్త కేసుల నమోదులో ఇండియా 27 రోజులుగా అగ్ర స్థానంలో లో కొనసాగుతోంది. మొత్తం మరణాల్లో అమెరికా బ్రెజిల్ తర్వాత ఇండియా మూడో స్థానంలో ఉంది. రోజువారీ మరణాల్లో బ్రెజిల్ అమెరికా తర్వాత భారత్ మూడో స్థానానికి చేరింది. దేశంలోనే మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండటమే కాదు అత్యధికంగా కోవిడ్1÷–ఖ9 కేసులు నమోదయిన దేశాల కంటే ఐదో స్థానంలో ఉంది. మహారాష్ట్రలో మరో 320 మంది ప్రాణాలు కోల్పోగా.. మొత్తం మరణాలు 24903కి చేరాయి. ఏపీలో మరో 10368 కేసులు బయటడ్డాయి. వరుసగా ఏడో రోజు 10వేల కేసులు నిర్ధా రణ అయ్యాయి. ఏపీలో మొత్తం కేసులు 445139కి చేరుకున్నాయి. మొత్తం 4503 మంది ప్రాణాలు కోల్పోయారు. చెన్నైలో దాదాపు 21.5 శాతం మంది ప్రజలు కరోనా బారిన పడినట్లు ఓ సర్వే వెల్లడిం చింది. సెరో సర్వైలెన్స్ స్టడీ ప్రాథమిక విచారణ ద్వారా ఈ విషయం బయటఒ్ డింది. దీనికోసం నగరంలోని మొత్తం 15 జోన్ల్లోని 51 వార్డుల నుంచి 12405 మంది రక్త నమూనాలను సేకరించారు. వీరిలో 2673 మంది కరోనా బారిన పడినట్లు తేలింది.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

గజ్వేల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

–మంచిర్యాల జిల్లా తాండూరు సర్పంచ్ మరో ఇద్దరు మృతి

సిద్దిపేట,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మంచిర్యాల జిల్లాకు చెందిన తాండూర్ సర్పంచ్ కొండు అంజిబాబు దుర్మరణం చెందారు. ఆగివ

అవినీతిలో కూరుకుపోయిన టీఆర్ఎస్

కేంద్రం నిధులతో కెసిఆర్ కాలక్షేపం
మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్
దారిలో రోడ్డు ప్రమాద బాధితులకు చేయూత

వరంగల్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): టీఆర్ఎన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అవినీతిని ఆధారాలతో సహా బయటపెడతామని అన్నారు. ప్రాజెక్టులు, పథకాల పేరుతో వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. కేసీఆర్ అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయట పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులే రాష్ట్రంలో అమలమవుతున్నాయన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులపై టీఆర్ఎస్ ప్రభుత్వం, తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. కేంద్ర నిధులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆచరణ సాధ్యం కాని హామీలే తమకు ఆయుధమన్నారు. వరంగల్ పర్యటనలో ఆయన మాట్లాడుతూ. కేంద్ర నిధులు ఖర్చు చేస్తున్నారే తప్ప కరోనా సమయంలో ఏ ఒక్క పథకమయినా కెసిఆర్ ప్రారంభించారా అని సంజయ్ ప్రశ్నించారు. అలాగే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. కేవలం కేంద్రం ఇచ్చే డబ్బులతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలావుంటే ప్రభుత్వ భూములను టీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దోచుకోవడం దాచుకోవడమే టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పని అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ అక్రమాలను అడ్డుకుంటామని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోవైపు ఆయన వరంగల్ వస్తున్న క్రమంలో మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారికి సాయమందించారు. బండి సంజయ్ గురువారం వరంగల్ పర్యటనకు వెళ్తుండగా మానకొండూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. పున్నం రమేష్ , పున్నం రమ, సంకీర్తన్ అనే ముగ్గురు వ్యక్తులు బైక్ పై హుజురాబాద్ నుండి కరీంనగర్‌కు వెళ్తుండగా.. అదుపుతప్పి కింద పడ్డారు. దాంతో వారికి తీవ్రంగా గాయలయ్యాయి. అది చూసిన సంజయ్.. తమ కాన్వాయ్‌ను ఆపి వారి వివరాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత వారిని చికిత్స కోసం ఆయన సొంత కారులోనే కరీంనగర్ ఆస్పత్రికి పంపించారు.

హన్మకొండలో మహిళ దారుణహత్య

వరంగల్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): హన్మకొండ పట్టణంలో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళను దారుణంగా హత్యచేశారు. హన్మకొండ టైలర్ స్ట్రీట్‌లో దొరమ్ శారదా అనే ఓ మహిళ కూరగాయలు అమ్ముకుంటుంది. ఆమె భర్త ఐదేళ్ల కిందట మరణించాడు. ఆమెకు ఓ కొడుకు ఉన్నాడు. అయితే బుధవారం అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఆ మహిళలను అతి దారుణంగా హత్య చేశారు. అడ్డుకోబోయిన కొడుకుపై కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో తలకు ,శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు అతన్ని చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్, క్లూస్ టీమ్స్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. మహిళ హత్యకు గల కారణాలపై ఆరాదీస్తున్నారు.

నిర్దేశిత లక్ష్యాలు సాధించండి : సింగరేణి సీఎండీ శ్రీధర్

మంచిర్యాల, సెప్టెంబర్ 3 : సెప్టెంబర్ లో లక్షా 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి. కరోనాతో మూడు నెలలుగా సింగరేణి బొగ్గుకు కొంత డిమాండ్ తగ్గినప్పటికీ ఇప్పుడు పరిశ్రమలన్ని కోలుకోంటున్న నేపథ్యంలో తిరిగి బొగ్గుకు డిమాండ్ పెరుగనున్నది. కావున తాజాగా ఏరియాల వారీగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ లక్ష్యాలను సాధించాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు.

గురువారం ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ లో సంస్థ డైరెక్టర్లు, అడ్వయిజర్లు, అన్ని ఏరియాల జీఎంలతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, కరోనా పరిస్థితులపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి ద్వారా బొగ్గు స్వీకరిస్తున్న పరిశ్రమల నుంచి బొగ్గుకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్నందున ఇప్పుడు బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని జీఎంలను ఆదేశించారు. సెప్టెంబర్ నెలలో రోజుకి లక్షా 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా పనిచేయాలన్నారు.

అలాగే అక్టోబర్ లో లక్షా 50 వేల టన్నులు, నవంబర్ లో లక్షా 60 వేల టన్నుల నుంచి లక్షా 80 వేల టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తూ సింగరేణి లక్ష్యాలను తిరిగి యథాస్థితికి తేవాలని కోరారు. ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తవ్వకాలు మరింత పుంజుకోవాలన్నారు. సగటున రోజుకి ఇకపై 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలని ఆదేశించారు.

కొత్త ఓసీ గనుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల మేర రావాలని కోరారు. రామగుండం1 ఏరియాలో ప్రారంభించనున్నజీడీకే5 ఓసీ గనికి సంబంధించిన అన్ని రకాల అనుమతులు వెంటనే పూర్తి చేసి జనవరి నెలలో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. కరోనా టెస్టులు మరింత పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కొత్తగా ప్రారంభం కానున్న ఓసీ గనులకు అవసరమై ఉన్న అనుమతుల పనులు ఇంకా వేగవంతం చేయాలని ఆదేశించారు

మహిళల స్వయం సమృద్ధి, సాధికారత సాధనే లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 3: మహిళల స్వయం సమృద్ధి, సాధికారతే లక్ష్యంగా పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ముందుకెళ్తున్నది. వ్యవసాయాన బంధ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి సారించిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ టీఎస్ ఐ పార్క్ లో నిర్వహించిన వర్క్ షాప్ లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం, దేవాదుల, ఎస్సారెస్సారెస్పీ వంటి అనేకానేక ప్రాజెక్టులతో జల విప్లవం వచ్చిందన్నారు. 24గంటల విద్యుత్, రుణాల మాఫీలు, రైతులకు పెట్టుబడులు, అందుబాటులో ఎరువులతో రాష్ట్రంలో కోటి ఎకరాలకుపైగా సాగులోకి వచ్చిందని వివరించారు. జల విప్లవం... నీలి (మత్స్య) విప్లవానికి, గులాబీ (మాంసం) విప్లవానికి, శ్వేత(పాడి) విప్లవానికి దారి తీసిందన్నారు. అంచనాలకు మించి జరుగుతున్న సాగుతో భవిష్యత్తులో గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు.

దీన్ని అధిగమించడానికే సీఎం నియంత్రిత సాగు చేయాలని ఆలోచించారని మంత్రి తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కారంగానే, వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నిరుపేద మహిళలను సంఘటిత పరచి రాష్ట్రంలో వేలాది మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపులో దేశంలోనే నెంబర్ వన్ గా మన రాష్ట్రాన్ని నిలపడంలో పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) కృషి వెలకట్టలేనిదన్నారు.

సెర్ప్ ఆధ్వర్యంలోనే ఇప్పటికే 65,362 మహిళా రైతులతో 14,131 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళా సాధికారత సాధన దిశగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, అధికారులు ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కులు పంపిణీ

వరంగల్ రూరల్,సెప్టెంబర్3 (ఆర్ఎన్ఎ): జిల్లాలోని నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాల రైతు కుటుంబాలకు నర్సంపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుబీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

ఉచిత విద్యుత్ ఎప్పటికీ ఉచితమే

ఏ ఒక్క కనెక్షన్ కూడా తొలగించబోం
రైతుపై ఒక్కపైసా భారం కూడా పడదు
ఎపి సర్కార్ స్పష్టీకరణ

అమరావతి,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): రైతుకు అందే విద్యుత్తు ఎప్పటికీ ఉచితమేనని, ఒక్క కనెక్షన్ కూడా తొలగించబోమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల వల్ల రైతుపై ఒక్కపైసా భారం కూడా పడదని హామీ ఇచ్చారు. అమల్లో ఉన్న పథకాన్ని మరింత మెరుగుపరుస్తున్నామని, వచ్చే 30-35ఏళ్లపాటు ఉచిత విద్యుత్ పథకానికి ధోకా లేకుండా చేస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కేబినేట్ గురువారం సమావేశమైంది. సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఉచిత విద్యుత్ పథకం- నగదు బదిలీకి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని వ్యవసాయ కనెక్షన్లను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు తెలిపారు.

కనెక్షన్ ఉన్న రైతు పేరు మీద బ్యాంకు ఖాతా ఉంటుంది. కరెంటు బిల్లు డబ్బు అందులో నేరుగా జమ కానుంది. అదే డబ్బును రైతులు డిస్కంలకు చెల్లించనున్నారు. దీని వల్ల రైతుపై ఎలాంటి భారం ఉండద అని స్పష్టం చేశారు. చంద్రబాబు ఉచిత విద్యుత్తు సాధ్యం కాదన్నారు. కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవడమేనని ఎద్దేవా చేశారు. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపించిన చరిత్ర చంద్రబాబుది. సుమారు 8వేల కోట్ల మేర ఉచిత విద్యుత్తు బకాయిలు పెట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలు తీర్చాం. రూ. 1700 కోట్లతో ఫీడర్లను అప్‌గ్రేడ్ చేశాం. నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. పగటిపూట 9 గంటల కరెంటు, ఇప్పటికే 89శాతం ఫీడర్లలో అమలు అవుతోంది. రబీ సీజన్ నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. 10వేల మెగావాట్ల సోలార్‌తో పథకాన్ని మరింత గొప్పగా దీర్చిదిద్దుతాం. ఉచిత విద్యుత్ పథకానికి ధోకా లేకుండా ప్రణాళికలు రచిస్తున్నాం. ఉచిత విద్యుత్‌పై పేటెంట్ ఒక్క వైఎస్సార్‌కే ఉంది. అందుకే పథకానికి ఆయన పేరు అని సీఎం జగన్ తెలిపాం

గిరిజన రిజర్వేషన్లు పెంచాలి

విద్య,ఉద్యోగాల్లో నష్టపోతున్న యువత
కేంద్రాన్ని కోరిన మంత్రి సత్యవతి

హైదరాబాద్,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): గిరిజన రిజర్వేషన్లను తక్షణం పెంచాలని కేంద్రాన్ని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ గిరిజన జనాభా 9.08 శాతం ఉన్నారు. కానీ 6.5 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు జరుగుతుందన్నారు.

దీనివల్ల చాలా మంది గిరిజన విద్యార్థులు, యువత విద్య, ఉద్యోగాల్లో నష్టపోతున్నారు. కావున ఈ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం ఆలోచించి వీలైనంత త్వరలో ఈ రిజర్వేషన్లను పెంచాలని మంత్రి కోరారు.

గిరిజన పరిశోధన సంస్థలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇతర పరిశోధనల సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ నిర్వహిస్తున్న నేషనల్ ట్రైబల్ రీసెర్చ్ కాంక్లేవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హైదరాబాద్ సంక్షేమ భవన్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను మేం పూర్తిగా త్వరలోఈ విశ్వవిద్యాలయం ప్రారంభిస్తే ఇక్కడి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న మినీ గురుకులాలు రెస్యువల్

కేంద్ర అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్, ఇతర అధికారుల

ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. కొవిడ్ సమయంలో కూడా మీరు రెండు,మూడుసార్లు ఫోన్ చేసి ఇక్కడి గిరిజన ప్రజలు ఏ విధంగా ఉన్నారని అడిగి, గైడ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని ఉపాధ్యాయ ఉద్యోగాలను స్థానికులతోనే భర్తీ చేయాలని 20 ఏండ్ల క్రితం ఇచ్చిన జీవో 3ని సుప్రీం కోర్టు ఈ ఏడాది ఏప్రిల్ లో కొట్టి వేసింది. వెంటనే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణులతో న్యాయ సలహా తీసుకుని జీవో నెంబర్ 3పై రివ్యూ పిటిషన్ వేశాం. దీనిని తిరిగి అమలు చేసే విధంగా కేంద్ర నుంచి మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయాలో అవన్నీ చేసిందన్నారు. కానీ విశ్వవిద్యాలయం ప్రారంభించేందుకు మీ దగ్గరి నుంచి అనుమతి రాలేదన్నారు. వీలైనంత చేసి, మరికొన్ని కూడా కొత్తవి ఇవ్వాలని కోరారు. సమావేశంలో మంత్రితో పాటు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ , కార్యదర్శి క్రిస్టినా, ఎస్సీ, ఎస్టీ గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, సంయుక్త సంచాలకులు కల్యాణ్ రెడ్డి, సమజువాలా, రాష్ట్ర గిరిజన పరిశోధన సంస్థ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లేహ్‌కు ఆర్మీ చీఫ్.. సరిహద్దు భద్రతపై సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 3: ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణె ఇవాళ లేహ్ వెళ్తున్నారు. లడఖ్‌లోని లేహ్‌లో ఆయన సరిహద్దు భద్రతపై సమీక్ష నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనున్నది. సీనియర్ ఫీల్డ్ కమాండర్లు.. సరిహద్దు పరిస్థితిపై ఆయనకు వివరించనున్నారు. వాస్తవాధీన రేఖ వద్ద ఉన్న ఉద్రిక్తతల గురించి ఆర్మీ చీఫ్ తెలుసుకోనున్నారు. దళాలు ఎంత వరకు సమాయత్తంగా ఉన్నాయో ఆర్మీ చీఫ్‌కు విశ్లేషించనున్నారు. గత మూడు నెలలుగా వాస్తవాధీన రేఖ వెంట ఉద్రిక్తత నెలకొని ఉన్న విషయం తెలిసిందే. తాజాగా చైనా దళాలు మళ్లీ దుస్సాహసం చేశాయి. ఈ నేపథ్యంలో పాన్‌గాంగ్ సరస్సు వద్ద ఆందోళనకర పరిస్థితి నెలకొన్నది. చైనా దళాలను అడ్డుకునేందుకు భారతీయ ఆర్మీ నిరంతరం అప్రమత్తంగా ఉన్నట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి.

నిలకడగా ఎస్పీ బాలు ఆరోగ్యం : ఎంజీఎం ఆస్పత్రి

చెన్నై, సెప్టెంబర్ 3:: ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరోగ్యంపై ఎంజీఎం ఆస్పత్రి గురువారం సాయంత్రం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఎస్పీ బాలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు స్పష్టం చేశారు. వెంటిలేటర్, ఎక్మో సాయంతో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాలు చికిత్సకు స్పందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు నిపుణుల బృందం పర్యవేక్షిస్తోందని వైద్యులు పేర్కొన్నారు. ఆగస్టు 5వ తేదీన బాలుకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ఆయన చెన్నైలోని ఎంజీఎం దవాఖానలో చేరి చికిత్స పొందుతున్నారు.

క్రియ, డా.ఆనంద్ నేతృత్వంలో ఫిల్మ్ టెక్నిషియన్లకు నిత్యావసరాల పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబర్ 3: బంజారా మహిళా ఎన్జీవో నేడు నగరంలోని ఫిల్మ్ ఛాంబర్‌లో 60 మంది ఫిల్మ్ టెక్నిషియన్లకు నిత్యావసర వస్తువులను అందజేసింది. అమెరికాలో ఉంటున్న వర్ధమాన నటి క్రియ పచ్చిపాల, తన బంజారా మహిళా ఎన్జీవో పేరు మీద సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. దాదాపు 15 రాష్ట్రాలలో ఉచిత కరోనా సహాయ శిబిరాలను నిర్వహిస్తున్నారు. డైరెక్టర్ డా.ఆనంద్‌తో చేతులమీదుగా ఫిల్మ్ ఛాంబర్‌లో సినీ కార్మికులకు నిత్యావసర సరుకులను నేడు అందజేశారు. ఫిల్మ్ నగర్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకులు ప్రేం రాజ్, ప్రసన్న కుమార్, డా.కాదంబరి కిరణ్ కుమార్, యం ఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ఆనంద్ మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి గారి పిలుపు మేరకు సినీ కార్మికుల కోసం తమవంతు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మంచి మనసుతో సహాయాన్ని అందించిన క్రియ పచ్చిపాలకు ధన్యవాదాలు తెలియజేశారు.



Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.